GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

సంపుటి : 6 | సంచిక : 349 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | ఆదివారం : ఆగస్టు-11-2024 | పేజీలు : 3

డిజిటల్ మీడియాలో అగ్రగ్రామిగా ఉన్న స్పాట్ న్యూస్ స్పీడ్‌గా అందించే టీ-మీడియాలో పనిచేయడానికి, జిల్లా, నియోజక వర్గ, మండల ఇంచార్జీలు, విలేకరులు కావలెను.

విలేకరులు కావలెను.

Regd. No. 100/20

అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత

కొత్తవారికి అవకాశం ఉంటుంది.

ఆసక్తి కలవారు తమ వివరాలను క్రింది నెంబర్లకు పంపండి

8500515365, 7382990365, 8919710365

తెలంగాణలో కొత్త రేషన్ కార్డులు నిబంధనలు ఏంటంటే..!

సమావేశమైన మంత్రివర్గ ఉప సంఘము

టి మీడియా, ఆగస్టు 11,హైదరాబాద్ బ్యూరో:

రాష్ట్రంలో అర్హులందరికీ తెల్ల రేషన్ కార్డుల మంజూరీ ఉంటుందని మంత్రివర్గ ఉప సంఘం స్పష్టం చేసింది. అయితే అందుకు విధి విధానాలను పరిశీలిస్తున్నట్లు మంత్రివర్గ ఉప సంఘం సభ్యులు నిర్ణయించారు. శనివారం ఉదయం రాష్ట్ర సచివాలయంలో కొత్త తెల్ల రేషన్ కార్డుల కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వేసిన మంత్రివర్గ ఉప సంఘము సమావేశమై తెల్ల రేషన్ కార్డు మంజూరీపై నిశితంగా చర్చించారు. మంత్రివర్గ ఉపసంఘం చైర్మన్ రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఉపసంఘము సభ్యులు రాష్ట్ర ఆరోగ్యశాఖామంత్రి దామోదర రాజనరసింహా,రెవిన్యూ శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పౌర సరఫరాల కార్యదర్శి డి.యస్ చౌహాన్, ఆరోగ్య శాఖ కార్యదర్శి చిరిస్తినాజ్ చొంగతి తదితరులు పాల్గొన్నారు. తెల్ల రేషన్ కార్డుకు గ్రామీణ ప్రాంతాలలో వార్షిక ఆదాయం లక్షన్నరకు లోపు ఆదాయం, మాగాణి 3.50 ఎకరాలు, చెలక 7.5 ఎకరాలు%ొ% అదే పట్టణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయం రెండు లక్షలు మించకుండా ఉండాలన్న ప్రతిపాదన ఉపసంఘము ముందుకు వచ్చిందన్నారు.కొత్త తెల్ల రేషన్ కార్డుల మంజూరీలో దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న వారెవరూ ఈ అవకాశం కోల్పోకోకుండా ఉండేలా లోతైన అధ్యయనం జరుపుతున్నామన్నారు. అందులో

మిగతా 2లో..

కేరళకు అండగా ఉంటాం..

వయనాడ్‌లో ప్రధాని మోడీ ఏరియల్ సర్వే

- సహాయ పునరావాసానికి నిధులు ఇస్తాం
- ఈ విషాదం నుంచి ఇక్కడి ప్రజలు త్వరగా కోలుకోవాలి
- రోడ్లు, వంతెనలు నిర్మాణాలలో భాగస్వాములవుతాం
- కేరళ ప్రభుత్వానికి హామ

టి మీడియా, ఆగస్టు 11,వయనాడ్:

ప్రకృతి ప్రకోపంతో విధ్వంసమైన కేరళను అన్ని విధాల ఆదుకుంటామని ప్రధాని మోదీ భరోసా ఇచ్చారు%ొ% మయనాడ్ ప్రజలు తిరిగి జనజీవనంలోకి వచ్చేందుకు అవసరమైన సాయం కేంద్రం అందిస్తుందని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి పినరయ్ విజయన్ కు హామీ ఇచ్చారు..ఇటీవల వయనాడ్ లో కొండచరియలు విరిగిపడి పలు గ్రామాలు నామరూపాల్లేకుండా శిథిలమమైన ప్రాంతాలలో నేడుప్రధానమంత్రి నరేంద్రమోదీ ఏరియల్ సర్వే నిర్వహించారు. హెలికాప్టర్ లో నుంచి విలయ ప్రాంతాలను చూసి చలించిపోయారు.. ఇంత తీవ్రమైన విలయం ఇంతకు ముందు ఎన్నడూ రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు..ముందుగా ప్రధాని ఈ ఉదయం కన్నూర్ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్నారు. అక్కడ కేరళ గవర్నర్ ఆరిఫ్ మహమ్మద్ ఖాన్, ముఖ్యమంత్రి పినరయి విజయన్ ప్రధానికి స్వాగతం పలికారు. అనంతరం వీరంతా వాయుసేన హెలికాప్టర్‌లో వయనాడ్‌కు బయల్దేరారు. ఆ మార్గంలోనే కొండచరియలు విరిగిపడి తీవ్రంగా దెబ్బతిన్న ముండక్కై, చురాల్‌మల తదితర ప్రాంతాల్లో ప్రధాని విహంగ వీక్షణం చేశారు. ప్రధాని వెంట కేంద్రమంత్రి సురేశ్ గోపి కూడా ఉన్నారు.హెలికాప్టర్ సర్వే అనంతరం కాల్ పెట్ట నుంచి రోడ్డు మార్గంలో పయనించి కొండచరియలు విరిగిపడిన ప్రాంతాలను పరిశీలించారు.. రెస్క్యూ ఆపరేషన్, బాధితుల తరలింపు జరిగిన తీరును ప్రధానికి వివరించారు. అనంతరం సహాయక శిబిరాలు, ఆసుపత్రులకు వెళ్లి బాధితులను మోదీ పరామర్శించారు. వారిని ఓదార్చారు.. అందరికీ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. వైద్య చికిత్స, సహాయ కార్యక్రమాల ఎలా సాగుతున్నాయనే విషయాలను బాధితులను అడిగి తెలుసుకున్నారు మోదీ .అనంతరం ఆయన కన్నూర్ లో ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి విజయన్ కూడా పాల్గొన్నారు.. బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలించడంలోనూ, శిధిలాల నుంచి వెలికి తీయడంలోనూ నిరంతరం శ్రమించిన ఆర్మీ, పౌర,పోలీస్ అధికారులను మోదీ ప్రశంసించారు.. ప్రతికూల పరిస్థితులలోనూ వేలాది మంది ప్రాణాలు కాపాడిన రెస్క్యూ సిబ్బందిని అభినందించారు..కాగా , కష్టంలో కేరళను అన్నివిధాల ఆదుకుంటామని మోడీ చెప్పారు.. రోడ్డు,భువన, వంతెనలు, విద్యుత్ నిర్మాణాలకు అవసరమై మేర కేంద్రం సాయం చేస్తుందని సిఎంకు చెప్పారు.. అలాగే బాధితులు తిరిగి జనజీవనంలో వచ్చేందుకు వారికి కూడా తగిన సాయం అందిస్తామని అన్నారు.. కేరళ ప్రజలను అదుకునేందుకు దేశ ప్రజలందరూకలిసి రావాలని మోదీ పిలుపు ఇచ్చారు.

నిండుగా నీళ్లు.. విద్యుత్ గరిష్ట ఉత్పత్తిని పెంచండి

- సిబ్బంది 24 X 7 అందుబాటులో ఉండాలి
- థర్మల్ కేంద్రాలలో బొగ్గు నిల్వలపై దృష్టి పెట్టండి
- సమీక్ష సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి ఆదేశం

టి మీడియా, ఆగస్టు 11,హైదరాబాద్ :

కృష్ణ, గోదావరి పరివాహక ప్రాంతాలతో పాటు ఇతర ప్రాంతాల్లో నమోదవుతున్న వర్షపాతాలను దృష్టిలో పెట్టుకొని జల విద్యుత్ కేంద్రాల్లో గరిష్ట ఉత్పత్తిని సాధించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని హైడల్ ప్రాజెక్టుల సీఈలను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ఆదేశించారు. మహాత్మ జ్యోతిరావు పూలే ప్రజా భవన్ లో థర్మల్, హైడల్ విద్యుత్తు ఉత్పాదనకు సంబంధించిన ఆ శాఖల సీఈలతో ఇవాళ భట్టి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేశారు. థర్మల్ పవర్ ప్రాజెక్టులకు సంబంధించి ప్రతి ప్లాంట్ లో కనీసం 17రోజుల విద్యుత్ ఉత్పాదనకు సరిపడా బొగ్గు నిల్వలు అందుబాటులో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.ప్రజల అవసరాలకు అనుగుణంగా మనమంతా నిబద్ధతతో, మనసుపెట్టి పనిచేయాలని, నిర్లక్ష్యానికి, అలసత్వానికి, ఆలస్యానికి తావు లేదని తెలిపారు. విద్యుత్ శాఖలో పనిచేయడం అంటే ప్రజల కోసం నిరంతరం పనిచేయడం. విద్యుత్ శాఖ అంటేనే 24/7 పనిచేసే అత్యవసర శాఖ అని, అన్ని స్థాయిల్లోని అధికారులు, సిబ్బంది గుర్తుపెట్టుకోవాలన్నారు. సమాజానికి వెలుగులు ఇచ్చే శాఖలో పనిచేస్తున్నామని, పూర్తిగా సేవా దృక్పథంతో కూడిన బాధ్యతల్లో ఉన్నామని సిబ్బంది గుర్తించాలని తెలిపారు.ఎవరికైనా సమస్యలు ఉంటే వినేందుకు, వాటిని పరిష్కరించేందుకు 24గంటల పాటు తాను అందుబాటులో ఉంటానని డిప్యూటీ సీఎం, విద్యుత్ శాఖ మంత్రి, అధికారులు, సిబ్బందికి భరోసా ఇచ్చారు. విద్యుత్ ఉత్పాదనలో ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలన్నారు. నిర్దేశిత లక్ష్యాలను సాధించేందుకు అనుగుణంగా సమగ్ర ప్రణాళికను సిద్ధం చేసుకుని ముందుకు వెళ్లాలని ఆదేశించారు.సకాలంలో తీసుకోవాల్సిన నిర్ణయాలు తీసుకోకపోవడం వల్ల గతంలో శ్రీశైలం, జూరాల వంటి హైడల్ విద్యుత్ ప్రాజెక్టుల్లో సాంకేతిక సమస్యలు తలెత్తడం, తద్వారా ఏర్పడిన నష్టాన్ని గుర్తు చేశారు. ఇక ఇప్పుడు నిర్ణయాలు తీసుకోవడంలో అలాంటి పరిస్థితి పునరావృతం కాకూడదన్నారు. ఇందుకుగాను వారానికి ఒకసారి విద్యుత్ కేంద్రాల పరిస్థితి, ఉత్పాదనకు సంబంధించిన నివేదికలు తనకు పంపాలని ఆదేశించారు. అధికారులకు ఎలాంటి సమస్యలున్నా%ొ% వెంటనే విద్యుత్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ప్రాజెక్టులకు సంబంధించి సీఈలు నిర్లక్ష్యం వహించినట్లుగా ఉంటే రాతపూర్వకంగా వారి నుంచి వివరణ తీసుకోవాలని డిప్యూటీ సీఎం ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సమావేశంలో ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, జెన్కో డైరెక్టర్లు, సీఈలు ఈ సమావేశానికి హాజరయ్యారు.

తండ్రి కూతురు మరణం ఎన్నో ప్రశ్నలు..

- ఆత్మహత్యకు ఆర్థిక ఇబ్బందులే కారణమా..?

టి మీడియా, ఆగస్టు 11,వరంగల్ :

వరంగల్‌లో యువ జర్నలిస్ట్ బలవన్మరణం యావత్ జర్నలిస్టు లోకాన్ని కలచివేసింది. జర్నలిజమే జీవితం.. ప్రశ్నించడమే తన నైజంగా ఎంచుకున్న ఆ యువ జర్నలిస్టు తన కూతురితో సహా ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అయితే, ఆ జర్నలిస్టు బలవన్మరణం అంతుచిక్కని మిస్టరీగా మిగిలింది. చివరి దశలో కనీసం అంత్యక్రియలు నిర్వహించడానికి గూడు కూడా లేకపోవడం, ఇంటి యజమాని తన ఇంట్లో అంత్యక్రియలకు అభ్యంతరం చెప్పడం జర్నలిస్టుల హృదయాలను తల్లడిల్లిపోయేలా చేసింది.ఆ ఇద్దరి మరణం అనేక ప్రశ్నలకు దారి తీసింది. ఆర్థిక ఇబ్బందులే కారణమా..? వృత్తి పరంగా మానసిక సంఘర్షణ అతని ప్రాణాలు బలితీసుకుందా..? లేక తాను ఎంచుకున్న దారే తప్పని కూతురుతో సహా తనువు చాలించాడా..? యువ జర్నలిస్టు యోగిరెడ్డి తన కూతురుతో సహా ఆత్మహత్య కు పాల్పడడం సమాధానం లేని ప్రశ్నగా మారింది.గత పదేళ్ళుగా వరంగల్ జిల్లాలో వివిధ ఛానళ్లలో పని చేస్తున్న యువ జర్నలిస్ట్ యోగిరెడ్డి అలియాస్ యోగానందరెడ్డి తనువు చాలించాడుతన కూతురు ఆద్యారెడ్డితో సహా బలవన్మరణానికి పాల్పడ్డాడు. శు క్రవారం(ఆగస్ట్9) సాయంత్రం బాలసముద్రం ప్రాంతంలోని తన వ్యక్తిగత కార్యాలయంలోనే ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అల్లారుముద్దుగా పెంచుకున్న కూతురు ఆద్యారెడ్డికి ఉరివేసి తను కూడా అదే చీరతో మెడకు బిగించుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు.గతంలో ఓ శాటిలైట్ చానల్‌లో ఓబి డ్రైవర్‌గా,

మిగతా 2లో..

తెలంగాణకు స్టాన్‌ఫోర్డ్ వర్సిటీ సహకారం

- బయోడిజైన్ రంగంలో నైపుణ్యాల అభివృద్ధి లక్ష్యం
- ముఖ్యమంత్రి కీ లేఖను అందించిన యూనివర్సిటీ బృందం

టి మీడియా, ఆగస్టు 11,హైదరాబాద్ :

తెలంగాణ ప్రభుత్వంతో కలిసి పనిచేసేందుకు కాలిఫోర్నియాలోని స్టాన్ ఫోర్డ్ యూనివర్సిటీ ముందుకు వచ్చింది. అమెరికా పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పరిశ్రమలు వాణిజ్య శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు నేతృత్వంలోని ఉన్నత స్థాయి ప్రతినిధి బృందం స్టాన్ ఫోర్డ్ యూనివర్సిటీని సందర్శించింది. స్టాన్ ఫోర్డ్ బైర్స్ సెంటర్ ఫర్ బయోడిజైన్ విభాగంలోని సీనియర్ ప్రతినిధులతో సమావేశమైంది. ఈ సందర్భంగా హెల్త్ కేర్లో కొత్త ఆవిష్కరణలు, విద్య, నైపుణ్య అభివృద్ధి అంశాలపైనే ప్రధానంగా చర్చలు జరిగాయి.తెలంగాణలో ఏర్పాటు చేసే యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ, న్యూ లైఫ్ సైన్సెస్ యూనివర్సిటీలో భాగస్వామ్యం పంచుకోవాలని ప్రభుత్వం వారిని ఆహ్వానించింది. పరస్పరం అధునాతన పరిజ్ఞానాన్ని పంచుకునే కార్యక్రమాలతో పాటు ఉమ్మడిగా పరిశోధనలు నిర్వహించాలనే అభిప్రాయాలు ఈ సమావేశంలో వ్యక్తమయ్యాయి. తెలంగాణలో స్టాన్ ఫోర్డ్ బయోడిజైన్ శాటి లైట్ సెంటర్‌ను ఏర్పాటు చేసే సాధ్యాసాధ్యాలపై చర్చలు జరిగాయి. స్టాన్‌ఫోర్డ్ అధ్వర్యంలో జరిగే బయోడిజైన్ ఆవిష్కరణలను రాష్ట్రంలో అకడమిక్, హెల్త్ కేర్ విభాగాలకు అనుసంధానం చేయాలని తన ఆలోచనలను ముఖ్యమంత్రి ఈ సందర్భంగా వారితో పంచుకున్నారు.ఈ సమావేశం

మిగతా 2లో..

తెలంగాణకు కొత్త రైల్వే లైన్

- మోదీకి ధన్యవాదాలు తెలిపిన కిషన్ రెడ్డి

టి మీడియా, ఆగస్టు 11,హైదరాబాద్ బ్యూరో:

కేంద్ర మంత్రి మండలి సమావేశంలో 7 రాష్ట్రాల మీదుగా వెళ్లే 8 కొత్త రైల్వేలైన్స్ ప్రాజెక్టులకు ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే. ఇందులో ఎంతో కాలం నుంచి ఎదురు చూస్తున్న భద్రాచలం రైల్వే లైన్ కూడా ఒకటి. భద్రాచలం-మల్కాన్‌గిరి నూతన రైల్వేలైన్‌కు కేంద్రం ఆమోదం తెలిపడంపై స్పందించిన మంత్రి కిషన్‌రెడ్డి.. ప్రధానమంత్రి నరేంద్రమోదీకి ధన్యవాదాలు తెలియజేశారు. కొత్తగా ప్రతిపాదించిన ఈ రైల్వేస్ పొడవు మొత్తం 173 కిమీలు కాగా, ప్రాథమిక అంచనా వ్యయం రూ. 4109 కోట్లుగా అంచనా వేశారు. భద్రాచలం పుణ్యక్షేత్రాన్ని మెయిన్ లైన్ రైల్ నెట్ వర్క్‌తో ఈ కొత్త ప్రాజెక్ట్‌ను అనుసంధానం చేయనున్నారు.ఇక దేశవ్యాప్తంగా రైల్వే కనెక్టివిటీని మరింత బలోపేతం చేయాలన్న ఉద్దేశ్యంతో 7 రాష్ట్రాలకు లబ్ధి చేకూర్చేలా రూ. 24,657 కోట్ల అంచనా వ్యయంతో 800 కి. మీ. ల పొడవున నిర్మించనున్న 8 నూతన రైల్వే ప్రాజెక్టులకు ఆమోదం తెలుపుతూ ఈ నెల 9 వ తేదీన జరిగిన సమావేశంలో కేంద్ర మంత్రి మండలి నిర్ణయం తీసుకుంది. కేంద్ర మంత్రి మండలి ఆమోదించిన 8 నూతన రైల్వే లైన్ ప్రాజెక్టులలో రూ. 4,109 కోట్ల అంచనా వ్యయంతో 173 కి. మీ. ల పొడవున నిర్మించనున్న భద్రాచలం %-% మల్కాన్ గిరి నూతన రైల్వే లైన్ ప్రాజెక్టు కూడా ఉండటంతో తెలంగాణ రాష్ట్రానికి కూడా పెద్దఎత్తున లబ్ధి చేకూరనుంది. ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న భద్రాచలం పట్టణానికి నూతన రైల్వే లైన్ డిమాండ్ ఈ ప్రాజెక్టుతో నెరవేరనుంది.భద్రాచలం (పాండురంగాపురం) %-% మల్కాన్ గిరి (జునాఘడ్) నూతన రైల్వే లైన్ ప్రాజెక్టు భద్రాచలం పట్టణాన్ని మెయిన్ లైన్ రైల్ నెట్ వర్క్ తో అనుసంధానం చేస్తుంది. మొదట ప్రతిపాదించిన భద్రాచలం %-% మల్కాన్ గిరి రైల్వే లైన్ 147.5 కి. మీ. లు మాత్రమే. అనంతరం ఈ ప్రాజెక్టును మరో 26.1 కి. మీ. లు పెంచి భద్రాచలం నుంచి పాండురంగాపురం వరకు పొడగించారు. జైపూర్ %-% మల్కాన్ గిరి మధ్యన చేపట్టిన నూతన రైల్వే లైన్ ఇప్పటికే నిర్మాణంలో ఉండగా,

మిగతా 3లో..

తెలంగాణలో చంద్రబాబు ఫోకస్

- పార్టీ నేతలు, కార్యకర్తలతో బాబు భేటీ!
- తెలుగు తమ్ముళ్లలో జోష్

టి మీడియా, ఆగస్టు 11,హైదరాబాద్ బ్యూరో:

తెలంగాణ గడ్డమీద పుట్టిన తెలుగుదేశం పార్టీ%ొ% ఇప్పుడా లోనే కనుమరుగయ్యే పరిస్థితికి చేరుకుంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో%ొ% బడుగుబలహీన వర్గాల పార్టీగా ఇచ్చాపురం నుంచి ఆదిలాబాద్ వరకు సత్తాచూపిన తెలుగుదేశం, రాష్ట్ర విభజన తర్వాత తెలంగాణలో ఫేడయిపోయింది. ఒక్కసారిగా పరిస్థితులు తారుమారయ్యాయి. 2014 ఎన్నికల్లో ఎన్డీఏ కూటమితో పోటీచేసి.. గ్రేటర్‌లో కీలక స్థానాలను కైవసం చేసుకున్న టీడీపీ, ఆ తర్వాత మెల్లమెల్లగా సైడైపోయింది. 2018 ఎన్నికల్లో కాంగ్రెస్‌తో జట్టుకట్టి%ొ% తెలంగాణలో ఒకట్రెండు స్థానాలు గెలిచినా, పార్టీ మరింత బలపడింది. క్యాడర్ మొత్తం చెల్లాచెదురైపోయింది.ఉమ్మడి రాష్ట్రంలో, ఏకో నాయకుడు చంద్రబాబు కింద నడిచిన టీడీపీలో%ొ% విభజన తర్వాత తెలంగాణకు కూడా ప్రత్యేక శాఖను ఏర్పాటు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. అందుకే తెలంగాణ రాష్ట్ర టీడీపీ అధ్యక్షుడిగా సీనియర్ నేత ఎల్ రమణను నియమించారు చంద్రబాబు. 2014ఎన్నికల్లో ఏపీలో అధికారంలోకి వచ్చినా%ొ% తెలంగాణలో మాత్రం అనుకున్న ఫలితాలు రాబట్టలేదు టీడీపీ. అప్పట్నుంచీ మెల్లగా ఇక్కడి ఎన్నికల క్షేత్రం నుంచి సైడవుతూ వచ్చింది. 2018ఎన్నికల తర్వాత పరిస్థితి మరింత ఘోరంగా మారింది తెలంగాణలో టీడీపీ పరిస్థితి. రాష్ట్ర పార్టీ అధ్యక్షుడిగా ఉన్న ఎల్ రమణ.. బీఆర్ఎస్‌లో చేరడంతో తెలుగు తమ్ముళ్లకు పెద్ద షాక్ తగిలింది. అనంతరం, పార్టీ సీనియర్ నేత బక్కని నర్సింలుకు.. తెలంగాణ బాధ్యతలు అప్పగించారు చంద్రబాబు.బక్కని నర్సింలు సారథ్యంలోనూ పార్టీకి పెద్దగా కలిసిరాలేదు. 2019 ఎన్నికల్లో ఏపీలోనూ టీడీపీ అధికారం కోల్పోవడం%ొ% తెలంగాణలో పార్టీని మరింత బలహీనపరిచిందని చెప్పొచ్చు. కరుడుగట్టిన కార్యకర్తలు ఉన్నా.. నడిపించే నాయకులే లేకపోవడంతో, పార్టీ ఉన్నా లేనట్టుగా తయారైంది. 2023 ఎన్నిలకు ముందు.. బీసీ నేత కాసాని జ్ఞానేశ్వర్‌కు పార్టీపగ్గాలు అప్పగించారు చంద్రబాబు. అయితే, అది కూడా మూణ్నాళ్ల ముచ్చటే అయ్యింది. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేయొద్దని అధిష్టానం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ%ొ% తన పదవికి రాజీనామా చేసి, బీఆర్ఎస్ కండువా కప్పేసుకున్నారు కాసాని జ్ఞానేశ్వర్. రాష్ట్ర పార్టీ అధ్యక్షులే.. కండువాలు మార్చేయడం టీటీడీపీని కోలుకోలేని దెబ్బకొట్టేసిందని చెప్పొచ్చు.

పోలిట్ బ్యూరోలోనూ టీటీడీపీపై చర్చ!

పదేళ్లుగా ఇన్ని డక్కా ముక్కీలు తింటూ కూడా%ొ% తెలంగాణలో సజీవంగా ఉన్న తెలుగుదేశం పార్టీకి, ఇప్పుడు మళ్లీ టైమొచ్చినట్టే కనిపిస్తోంది. 2024ఎన్నికల్లో.. ఏపీని బంపర్ మెజార్టీతో చేజిక్కించుకుంది టీడీపీ కూటమి. దీంతో, పక్కనే ఉన్న తెలంగాణలోనూ జోష్ నింపుకొంటుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు తెలుగు తమ్ముళ్లు. ఆ దిశగా చంద్రబాబు కూడా ప్రయత్నాలు మొదలెట్టినట్టు తెలుస్తోంది. నవ్యాంధ్రకు రెండోసారి ముఖ్మమంత్రి అయ్యాక%ొ% గ్రాండ్‌గా హైద్రాబాద్‌లోకి ఎంట్రీ ఇచ్చిన చంద్రబాబు.. ఎన్టీఆర్ ట్రస్ట్‌భవన్‌లో పార్టీనేతలతో మంతనాలు కూడా జరిపారు. ఇటీవల జరిగిన పార్టీ పొలిట్‌బ్యూరో మీటింగ్‌లోనూ తెలంగాణలో బలోపేతం కోసం తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు.

పార్టీ నేతలు, కార్యకర్తలతో బాబు భేటీ!

తెలంగాణలో ఇప్పటికీ టీడీపీ ఓటు బ్యాంక్ బలంగా ఉందన్నది చంద్రబాబు విశ్వాసం. అందుకే, పార్టీకి పూర్వవైభవం తీసుకురావడంపై ఫోకస్ పెట్టిన ఆయన, మరోసారి ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌లో కీలక సమావేశం నిర్వహించారు. పార్టీ నేతలు, కార్యకర్తలతో సమావేశమయ్యారు. పార్టీని ఎలా ముందుకు తీసుకెళ్లాలనే అంశంపై.. దిశానిర్దేశం చేశారు.ఏపీలో మరోసారి టీడీపీ అధికారంలోకి రావడంతో%ొ%. తెలంగాణలో ఆ పార్టీ అభిమానులు ఇప్పటికే ఫుల్‌జోష్‌లో ఉన్నారు. ఇప్పుడు అధినేత కూడా ఫోకస్ పెంచడంతో.. రాష్ట్రంలో పార్టీకి పూర్వవైభవం ఖాయం అనే ధీమాతో ఉన్నారు. మరి, తెలంగాణలో టీడీపీకి మహర్దశ పడుతుందా? మరోసారి ప్రభంజనం సృష్టిస్తుందా? అన్నది చూడాలి.

ట్రైనీ డాక్టర్ హత్యాచారం

- జూనియర్ డాక్టర్లు ఆందోళనలు

టి మీడియా, ఆగస్టు 11,న్యూఢిల్లీ :

పశ్చిమబెంగాల్‌లో ఓ మహిళా ట్రైనీ డాక్టర్ హత్యాచారానికి గురైంది. ఈ ఘటనకు వ్యతిరేకంగా ఆ రాష్ట్రంలోని వివిధ ఆసుపత్రుల్లో పనిచేస్తున్న జూనియర్ డాక్టర్లు శనివారం ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా ఈ కేసులో ప్రమేయమున్న వారిని శిక్షించాలని జూనియర్ డాక్టర్లు డిమాండ్ చేశారు. మెడికల్ విద్యార్థి హత్యాచార ఘటన గురువారం రాత్రి జరిగింది. పశ్చిమబెంగాల్‌లోని ఆర్‌జి కార్ మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్‌లో రెండవ సంవత్సరం పోస్ట్ గ్రాడ్యుయేట్ మెడికల్ విద్యార్థి (31)పై ఈ దారుణం జరిగింది. ఆమె గురువారం రాత్రి ఆలస్యంగా భోజనం చేసి.. చదువుకునేందుకు మూడవ అంతస్తులో సెమినార్ హాల్‌లోకి వెళ్లింది. శుక్రవారం ఉదయానికల్లా ఆమె మృతి చెందింది. తన తోటి విద్యార్థులు ఆమె మృతదేహాన్ని చూసే సమయానికి ఆమె కళ్ల, నోటి నుంచి రక్తకారుతుంది. ముఖం, పెదవులు, మెడ, కడుపు ప్రైవేటు భాగాల్లో గాయాలయ్యాయి. పోస్టుమార్టం రిపోర్టులో కూడా ఆమె లైంగిక వేధింపులకు గురైందని తేలింది. ఈ ఘటనపై కోల్‌కతా పోలీస్ కమిషనర్ వినీత్ కుమార్ గోయల్ మీడియాతో మాట్లాడుతూ.. 'ఆ విద్యార్థిని అత్యాచారం, హత్యకు గురైంది. ఈ ఘటనపై కేసు నమోదు చేశాము. ఓ వ్యక్తిని అరెస్టు చేశాము. ముగ్గురు వైద్యులతో కూడిన బోర్డు పోస్టుమార్టం నిర్వహించింది. ఈ మొత్తం ప్రక్రియ వీడియోగ్రఫీ చేశారు. విద్యార్థులు, కుటుంబ సభ్యులు సాక్షులుగా ఉన్నారు. ఈ నేరానికి పాల్పడిన వ్యక్తిపై బలమైన సాక్ష్యాలున్నాయి. అతనికి శిక్షపడేలా చేస్తాము.' అని ఆయన అన్నారు., ఈ ఘటనపై ఆ రాష్ట్ర సిఎం మమతాబెనర్జీ స్పందించారు. ఈ ఘటన దురదృష్టకరమని, ఈ సందర్భంగా జూనియర్ డాక్టర్ల ఆగ్రహం న్యాయమైందని అన్నారు. ఈ ఘటనపై ఆమె మీడియాతో మాట్లాడుతూ.. 'నేను బాధితురాలి కుటుంబ సభ్యులతో మాట్లాడాను. ఈ ఘటనపై తగు చర్యలు తీసుకుంటామని నేను హామీ ఇచ్చాను. ఈ కేసును ఫాస్ట్‌ట్రాక్ కోర్టుకు తీసుకెళ్లాలని ఆదేశించాను. నిందితునికి కఠిన శిక్ష విధించాలి. అలాంటి నేరానికి పాల్పడిన వ్యక్తిని అవసరమైతే ఉరితీయాలి' అని ఆమె అన్నారు. ఈ ఘటనపై బిజెపి నేత సువేందు అధికారి మమతాబెనర్జీ ప్రభుత్వంపై మండిపడ్డారు. ఈ కేసును సిబిఐ చేత విచారణ జరిపించాలని సువేందు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

అన్ని వర్గాలకు చేయూత అందిస్తున్నాం...

టీ మీడియా ఆగస్టు 10 గోదావరిఖని ప్రతినిధి:

వాళ్ల హరీష్ రెడ్డి (విహెచ్ఆర్) ఫౌండేషన్ ద్వారా అన్ని వర్గాల ప్రజలకు చేయూత అందిస్తున్నామని ఫౌండేషన్ ప్రతినిధులు, పాలకుర్తి మాజీ ఎంపీపీ వాళ్ల అనసూయ- రాంరెడ్డి అన్నారు. గోదావరిఖనిలోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. గత ఐదేళ్ల నుంచి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రామగుండం నియోజకవర్గంతో పాటు పరిసర ప్రాంతాలలో ఉన్న పేద, మధ్యతరగతి వర్గాలకు అండగా ఉంటున్నామని అన్నారు. విద్య, వైద్యం నిరుపేద కుటుంబాలకు అన్ని రకాలుగా చేయూత అందిస్తున్నామన్నారు. సేవే పరమావధిగా ఫౌండేషన్ ప్రతినిధి వాళ్ల హరీష్ రెడ్డి నిరుపేదలకు చుక్కానిలా ఉంటున్నాడని పేర్కొన్నారు. అనంతరం రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ రామగుండం ఇంచార్జ్ సిగిరి రాము, ఫౌండేషన్ సభ్యులు సిగిరి తిరుపతి, యుగంధర్, డి తిరుమల్, బొల్లం మధు, ఎలక్ట్రాన్ మీడియా అధ్యక్షులు బైరం సతీష్ కుమార్, ప్రధాన కార్యదర్శి మామిడి సత్యనారాయణ, ఎలక్ట్రాన్ మీడియా ప్రతినిధులు పూదరి కుమార్, దొబ్బల శేఖర్, టి.రాజ్ కుమార్, గంట రవి, ఏ కుమార్, దండే విజయ్, మధుకర్, తిరుపతి రెడ్డి, మిక్కిలి శ్రీనివాస్, కృష్ణ, నరసింహ చారి, వరుణ్ , శ్రీమాన్, పర్స శ్రీనివాస్, శంకర్ లతోపాటు విహెచ్ఆర్ ఫౌండేషన్ నిర్వాహకులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

టీ మీడియా, ఆగస్టు 10, వనపర్తి బ్యూరో :



వనపర్తి జిల్లా కేంద్రంలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్, వనపర్తి పట్టణ మున్సిపల్ చైర్మన్ పుట్టపాక మహేష్ , వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, మున్సిపల్ కౌన్సిలర్స్ సత్తమ్మ శరవంద, చంద్రకళ ఎల్ఐసి కృష్ణ, చీర్ల సత్యం సాగర్, నక్క రాములు సుమిత్ర యాదగిరి, భువనేశ్వరి శ్యామ్, భాష నాయక్, జంపన్న , అందరు కలిసి 18 ,19, 20 వ వార్డులలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేయడం జరిగింది . సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు తీసుకున్న బాధితులు ఎండి అయుబ్ , గజ్జల చంద్రయ్య, సుబేర్ , ఖలీమా , సుగుణ, లోకేశ్వరి, మల్లికార్జున్, నుస్రత్ సుల్తానా, రామచంద్రమ్మ , విజయ్ , వి ఉమా , కుమార్ , శాంతమ్మ ,శంషాద్ బేగం, ఉన్నారు. ఎమ్మెల్యే మేఘా రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రజల దగ్గరికి వెళ్లి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేయడం జరుగుతుంది. గత ప్రభుత్వం పది సంవత్సరాలు అధికారంలో ఉన్న ప్రజలను ఏనాడు పట్టించుకోలేదు. ప్రజలు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ దగ్గరికి వస్తే గేటు కూడా దాటనీయకుండా అడ్డుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇందిరమ్మ రాజ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజల వద్దకే పాలన తీసుకు వెళ్లడమే కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్దేశమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. వారి ఆదేశాలసారం తెలంగాణలో ప్రభుత్వంలో మంత్రులు గాని ఎమ్మెల్యేలు గానీ ప్రజల దగ్గరికి వెళ్లి పథకాలను అందించడం జరుగుతుంది. ఇది ప్రజా ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం ప్రభుత్వం ఏ పథకాలు పెట్టిన నేరుగా ప్రజలకు చేరాలనే సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకెళ్తుంది. ఈరోజు వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందించడం జరిగింది. లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ ప్రజా పాలనలో ఎమ్మెల్యే స్వయంగా మా ఇంటి దగ్గరకు వచ్చి మాకు చెక్కులు ఇవ్వడం వల్ల మాకు ఎంతో సంతోషంగా ఉందని లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

అఖిల పక్ష ఐక్యవేదిక మరో ఘన విజయం

- మరమ్మత్తుల కోసం 9.4 లక్షలు మంజూరు

టీ మీడియా, ఆగస్టు 10, వనపర్తి బ్యూరో :

వనపర్తి జిల్లా కేంద్రంలో పాత బస్టాండ్ పున: ప్రారంభం ఇది కావడం ముమ్మాటికి అఖిలపక్ష ఐక్యవేదిక విజయమే. మూడు సంవత్సరాల అలుపెరుగని పోరాటంతో, మొక్కవోని ధైర్యంతో అధికారుల చుట్టూ ప్రజా ప్రతినిధుల చుట్టూ తిరుగుతూ ప్రతిక్షణం పాత బస్టాండు పునః ప్రారంభం చేయాలని అఖిలపక్ష ఐక్యవేదిక పోరాటం చేయడం వల్ల నే ఇది సాధ్యం అయింది. వనపర్తి ప్రజల చిరకాల వాంఛ పాత బస్టాండ్ పునరుద్ధరణ, పాలిటెక్నిక్ భవన మరమ్మత్తులు.

వీటి కోసమై అలుపెరుగని పోరాటం చేసి విజయం సాధించిన అఖిలపక్ష ఐక్యవేదిక. ఈ రెండు విజయవంతం అవుతున్న వేళ ప్రజలకు, పత్రికా మీడియా విలేకరులకు, శుభాకాంక్షలు. దీనికి సహకరించిన ప్రజాప్రతినిధులకు అధికారులకు ఐక్యవేదిక ప్రజల తరపున అధ్యక్షులు ధన్యవాదాలు తెలిపారు. ఒకవేళ పై అధికారుల నాయకుల మాటలు విని ఈ నిర్ణయం వెనక్కి తీసుకుంటే జరుగబోయే ప్రజా ఆగ్రహానికి, పరిణామాలకు అధికారులు ప్రజాప్రతినిదులే బాధ్యత వహించవలసి ఉంటుంది అని తెలిపారు.రాజీవ్ చౌక్లో పురాతనమైన కాలం నుండి నడుస్తున్న బస్టాండ్ ను కొంతకాలంగా నిరుపయోగంగా ఉన్నది. దానిని ఆర్టిసి అధికా రులు ప్రైవేటు వ్యక్తులకు కొంత కాలంతో పాటు లీజుకు ఇవ్వడం జరి గింది. దానిని మరల అక్కడ ఉన్న వ్యాపారస్థులకు నోటీసులు పంపించి వారికి ఆగష్టు 31 నిర్ణీత గడువు కాలంనాటికి ఖాళీ చేయాలి అని నోటీసులు పంపించారు. నిర్ణీత సమయం లోపల ఖాళీ చేయవలసి ఉంటుంది. లేనియెడల దానిని అక్కడి నుంచి తొలగించడం జరుగుతుంది, పాత బస్టాండ్ నిర్మాణం కొరకు 9.4 లక్షలు మంజూరు అయ్యాయి. త్వరలోనే కొత్త టెండర్లను పిలిచి దానిని నిర్మాణం చేపడతాం అని డిపో మేనేజర్ తెలిపారు.

పాత్రికేయుడు కుటుంబానికి పాత్రికేయులు ఆర్థిక సహాయం

టీ మీడియా, ఆగస్టు10, రామకృష్ణాపూర్:

క్యాతనపల్లి మున్సిపాలిటీ రామకృష్ణాపూర్ కు చెందిన సీనియర్ పాత్రికేయులు పూర్ణంద్ కుమార్ సింగ్ ఇటీవల అనారోగ్య కారణంతో మృతి చెందడం జరిగింది. కుమార్ సింగ్ కుటుంబానికి రామకృష్ణాపూర్ పాత్రికేయులు శనివారం మంచిర్యాలలోని ఆయన స్వగృహానికి వెళ్లి తన సతీమణి మంజు కుమార్ కి ఆర్థిక సహాయం అందించారు.కుమార్ సింగ్ కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టులు దుస్స శివప్రసాద్, పిలుమాల్ల గట్టయ్యలు అన్నారు.ఈ కార్యక్రమంలో ఆరెంద స్వామి, ఆరేల్లి గోపికృష్ణ,చిట్టంపల్లి శ్రావణ్, నాంపల్లి గట్టయ్య,పరికిపండ్ల భరత్, ఎల్కటూరి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

మహానంది క్షేత్రంలో భక్తుల సందడి

టీ మీడియా, ఆగస్టు 10,మహానంది:

ప్రముఖ శైవ క్షేత్రమైన మహానంది పుణ్యక్షేత్రంలో శని ఆదివారాలు సెలవు దినాలు కావడంతో భక్తులతో సందడి నెలకొంది.తెల్లవారుజామునే పలు ప్రాంతాలకు చెందిన భక్తులే కాక కర్ణాటక, మహారాష్ట్ర, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో మహానందికి తరలివచ్చారు. కోనేరులో పుణ్య స్థానాలు ఆచరించి, శ్రీ కామేశ్వరి దేవి సహిత మహానందీశ్వర స్వామి వారిని దర్శించుకుని, అభిషేకం కుంకుమార్చన, పూజలు నిర్వహించుకున్నారు.స్వామి అమ్మవార్లను దర్శించుకునేందుకు క్యూలైన్లలో భక్తులు బారులు తీరారు. అనంతరం వినాయక, గరుడనంది,కోదండ రామాలయం ఆలయాలను సందర్శించారు.క్షేత్ర పరిసరాలు భక్తుల రద్దీతో కళకళలాడింది. తెల్లవారుజాము నుంచి రాత్రి వరకు స్వామి అమ్మవార్ల దర్శనం నిర్విరామంగా కొనసాగింది.

మిత్రులారా...

ఖమ్మంలొ వెంకట రెడ్డి, వరంగల్‌లొ యోగేంద ర్ రెడ్డి,పెద్ద పల్లి జిల్లాలో ఇద్దరు ఈ విదంగా జర్నలిజం వృత్తి లొ ఉన్న వారు తెలంగాణ లొ 4గురు ఆత్మ హత్యలు చేసుకొన్నారు.అన్నింటి లొ యోగేందర్ రెడ్డి తన కూతురు తో సహ ఆత్మ హత్య, మానవత్వం లేని అద్దె ఇంటి యాజీ మాని వైఖరి కలిచి వేస్తున్న యి. విషయం లు ఎమి అయినా మాన సిక సంఘర్షణ లొ ఆలోచన లు చెయ్యలేక ఆత్మ హత్య లు కు కారణం అవుతున్న యి. ఆత్మ హత్య సమస్య కు పరిష్కారం కాదు.నేను జర్నలిజం లోకి 34ఏళ్ళ క్రితం వచ్చినప్పుడు 20ఎకరాలు ఆశామిని..మొదటి 5ఏళ్ల లొ ఉన్న ఇల్లు కూడా అమ్ముకోవాల్సివచ్చింది.జర్నలిజం ను నమ్ముకొని ఖమ్మం వచ్చా .27ఏళ్ళు (యుక్త వయస్సు మొత్తం)పనిచేసిన పత్రిక 150రూపాయలు ఇచ్చి బైటకు పంపింది..ఇద్దరు పిల్లలు కుటుంబం, 2రోజులు ఆలోచించ.పలువురు తో చర్చ చేశా.అదే జర్నలిజం నేడు మరో 8 మందికి ఉపాధి కల్పించే విధంగా నిల బెట్టింది.కారణం జర్నలిస్ట్ గ జనం మనిషి గా నేటికీ జీవనం సాగిస్తున్న ను.ఇది ప్రధాన వృత్తి అయినా ఆనాడే రిజిస్టర్ ఆఫీస్ వద్ద కాయితాలు రాసే పని, వీలున్న సమయం లొ శ్రీనివాస గ్రానైట్ లొ కూలికి వెళ్ళను .ఖమ్మం లొ సైకిల్ పై తిరిగ.ఎవ్వరి వద్ద చెయ్యిచాచ లెదు.ఎక్కడ ఫీల్ కాలేదు.కావట్లేదు. ఉన్న ఎకరం సీలింగ్ కేసు..నేటికీ పోరాటం చేస్తున్నా.ఇట్లా ఎన్నో సంఘర్ష ణ ల్లో ఉన్నను.జర్నలిజం నేర్పిన దైర్యం తో ముందు కు పోతున్న ను.

కొత్త వారి కి సూచన

కొత్త వారు వృత్తి లోకి ఉత్సాహం గ వస్తున్న రు..వచ్చిన వారు నిల దొక్కు కో లేక పోతున్నారు. కారణంఈ వృత్తి వేగం గ వస్తున్న కార్పొరేటీజం.బాగా ఉన్న త స్థితి ఉన్న వారు కూడ ఈ రంగంలొ ఉండి మరి కొన్ని వృత్తు లు చేస్తున్నారు.

జర్నలిజం మాత్రమే వృత్తి గా వద్దు..మీకు తెలిసిన ఇత ర వృత్తి కొనసాగగించండి.మన వద్ద కు రూపాయు వస్తే 80పైసలు ఇంటి కోసం ఇవ్వండి..1200లు ఉంటే 4గురు కుటుంబం కు నెల రోజులు కు సరిపడ బియ్య ము వస్తాయి.సంస్థ లు ఇచ్చే యాడ్ ల టార్గెట్,వార్త ల టార్గెట్ (విలేకరుల కు టార్గెట్ల విధానం కు టీ మీడియా వ్యతిరేకం) వద్దు.అని యాజిమాన్యం కు తెలియ చేయండి.మీకు మీరు పని లొ టార్గెట్ పెట్టు కొండి. మీ కుటుంబంలొపుట్టినరోజు,ఇతర వేడుకలు యాడ్ లు మీరు పనిచేసే మీడియా లొ ఉచితంగా ప్రచురణ /ప్రసారం కోరండి.వీలు ఉన్నత గ కుటుంబంతోగడపండి.అనవసర అర్బాటం లు వద్దు.మీకున్న పరిచయం,పలుకు బడి మీ సమస్య లు పరిష్కారం కోసం వినియోగించు కొండి. అర్హత ఉన్నప్రతీ ఒక్క జర్నలిస్ట్ కి సొంత ఇల్లు వచ్చే విధంగా జరిగే పోరాటాల్లో ముందు ఉండండి.దీర్ఘ కాల ప్రయోజనం లు తోనే అడుగు ముందు కు వేయండి అని కోరుతూ..

నోట్ : మిత్రులారా నా పిల్లలు,చదువు /వెల్ సెటిల్ /పెళ్లి విషయం లొ నాకు ఆర్థికంగా కాకుండ,తమకున్న పరిచయం,పలుకు బడి ద్వారా అండ గ ఉండి..వివిధ మీడియా సంస్థ ల్లోని వారు.అందులొ ఎవరు బంధువులు కాదు, కనీసం కులం కూడా కాదు.ఇప్పటి కి వారి గురించి మా ఇంట్లో చర్చ ఉంటుంది.

శనగపాటి మురళీకృష్ణ
ఇండిపెండెంట్ జర్నలిస్ట్
టీ మీడియా,కుటుంబం

తెలంగాణకు స్టాన్‌ఫోర్డ్ వర్సిటీ సహకారం

(మొదటిపేజీ తరువాయి...)

అనంతరం తెలంగాణ ప్రభుత్వానికి తగిన సహకారం అందిస్తామని యూనివర్సిటీలోని బయోడిజైన్ విభాగం అధిపతులు డాక్టర్ అనురాగ్ మైరాల్, డాక్టర్ జోష్ మాకోవర్ ప్రకటించారు. తమ ఆసక్తిని వ్యక్తం చేస్తూ రేవంత్ కి లేఖను అందించారు. భారీ వైద్య పరికరాల పరిశ్రమను అభివృద్ధి చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం దృష్టి సారించిందని, దీంతో రాష్ట్రంలో యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయని ప్రస్తావించారు. వైద్య పరికరాల విద్య, కొత్త ఆవిష్కరణలకు తమ మద్దతు ఉంటుందని ఆ లేఖలో స్పష్టం చేశారు.ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ%ళ% స్టాన్ ఫోర్డ్ లాంటి ప్రఖ్యాత యూనివర్సిటీతో భాగస్వామ్యం పంచుకోవటం తెలంగాణ యువత భవితకు కొత్త బాటలు వేస్తుందన్నారు. హెల్త్ కేర్ రంగంలో యువతకు నైపుణ్యాల అభివృద్ధిని అందించేందుకు స్టాన్ఫోర్డ్ భాగస్వామ్యం కోరినట్లు తెలిపారు. ఇప్పటికే దేశంలో పరిశ్రమలు, కొత్త ఆవిష్కరణల్లో తెలంగాణ ముందంజలో ఉందని చెప్పారు. స్టాన్‌ఫోర్డ్ బయోడిజైన్ లాంటి ప్రపంచ స్థాయి విభాగాలు కలిసి వస్తే స్కిల్స్ డెవెలప్మెంట్ లో ప్రభుత్వం ఆశించిన లక్ష్యం నెరవేరుతుందని అభిప్రాయపడ్డారు. ఈ భాగస్వామ్యం ఒక్క తెలంగాణ వృద్ధికే కాకుండా.. యావత్ ప్రపంచానికి హెల్త్ కేర్ రంగంలో కీలకంగా నిలుస్తుందన్నారు.స్టాన్ ఫోర్డ్ భాగస్వామ్యంతో రాష్ట్రంలో ఏర్పాటయ్యే యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్శిటీ, లైఫ్ సైన్సెస్ యూనివర్శిటీల లక్ష్యం నెరవేరుతుందని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. తెలంగాణలో లైఫ్ సైన్సెస్, హెల్త్‌కేర్ పరిశ్రమల వృద్ధికి మరో ముందడుగు పడుతుందన్నారు.

జర్నలిస్ట్‌లకు శ్రద్ధాంజలి గటించిన ప్రెస్ క్లబ్ సభ్యలు

టీ మీడియా ఆగస్టు 10:ఎండపల్లి

మండలం టీడబ్లుజేఎఫ్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో రాజారాం పల్లి గ్రామం వివేకానంద కూడలి వద్ద ఇటీవల మరణించిన గోదావరిఖని జర్నలిస్ట్ మధున్నయ్యకు వరంగల్ కు చెందిన యోగి రెడ్డి వారి కూతురు అధ్య రెడ్డి ఆత్మకు శాంతి కలగాలని క్యాండిల్ వెలిగించి శ్రద్ధంజలి గటించారు.ఈ సందర్భంగా యూనియన్ సభ్యలు మాట్లాడుతూ ఇలాంటివి ఆత్మహత్యలు పునరావృత్తం కాకుండా ప్రభుత్వం జర్నలిస్ట్ ల కుటుంబాలను ఆర్థికంగా ఆదుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో టీ డబ్ల్యూ జె ఎఫ్ సభ్యులు ఎలుక భగవాన్,గౌరీ ప్రభాకర్,బండి శ్రీధర్,తోడేటి మల్లేష్ గౌడ్,తుమ్మ శ్రీనివాస్, తోడేటి శ్రీకాంత్ గౌడ్,వైద్య సతీష్, కుమ్మరి సురేష్, పరకాల మనోజ్, పాల్గొన్నారు.

కోతుల స్వైర విహారం..

- బెంబేలెత్తుతున్న జనం...

టీ మీడియా, ఆగస్టు 10, మహానంది:

మహానంది మండలం గాజులపల్లె గ్రామంలో కోతులు గుంపులు గుంపులుగా సంచరిస్తూ ప్రజలను బెదిరిస్తూ భయభ్రాంతులను గురి చేస్తున్నాయని గ్రామస్తులు పేర్కొన్నారు.ప్రజలు రోజువారీ పనులకు వెళ్లాలంటే భయం భయంగా వెళుతున్నామని, కోతులు పిల్లలు, మహిళలు, వృద్ధుల పై దాడి చేయడానికి ప్రయత్నిస్తున్నాయని తెలిపారు.కోతుల బెడద వల్ల ఇంటి నుంచి బయటకు రావాలంటేనే భయమేస్తుందని స్థానికులు వాపోతున్నారు.కోతులు ఇంటి పరిసరాల వద్ద తిష్టవేసి ఇంట్లోని సరుకులు చిందరవందరగా పడేసి తీసుకొని వెళుతున్నాయని, ఆ సమయంలో తరమడానికి ప్రయత్నిస్తే, వారి మీద దాడి చేయడానికి ప్రయత్నిస్తున్నాయని ప్రజలు వాపోతున్నారు.

తెలంగాణలో కొత్త రేషన్ కార్డులు నిబంధనలు ఏంటంటే..!

(మొదటిపేజీ తరువాయి...)

భాగంగా రాష్ట్రంలో రాజకీయాలకు అతీతంగా అధికార, ప్రతిపక్షాలకు చెందిన ప్రజాప్రతినిధులందరి నుండి కొత్త తెల్ల రేషన్ కార్డుల మంజూరీలో వారి సలహాలు, సూచనలు తీసుకోనున్నట్లు ఉపసంఘము చైర్మన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. తక్షణమే రాజ్యసభ, లోకసభ,శాసనసభ, శాసనమండలి సభ్యులందరికీ లేఖలు రాసి విధి విధినాలలో వారి నుండి సూచనలు తీసుకోవాలని పౌరసరఫరాల శాఖ కార్యదర్శి డి.యస్ చౌహాన్ కు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సూచించారు. అంతే గాకుండా డాక్టర్ ఎన్.సి.సక్సేనా కమిషనర్ గా ఉన్న సక్సేనా కమిటీ సిఫారసులను కొత్త తెల్ల రేషన్ కార్డుల మంజూరీలో పరిగణనలోకి తీసుకోబోతున్నట్లు ఆయన తెలిపారు.ఈ కమిటీలో సుప్రీంకోర్టు స్పెషల్ కమిషనర్ హర్ష మందర్ సభ్యుడిగా ఉన్నారు.అంతే గాకుండా రాష్ట్ర ప్రభుత్వం సూచన మేరకు దిగువ పేద మధ్యతరగతి ప్రజలకు మంజూరు చేసునున్న తెల్ల రేషన్ కార్డుల మంజూరీ విషయంలో అధికారుల బృందం ఇప్పటికే దేశంలోని మిగితా రాష్ట్రాలలో తెల్ల రేషన్ కార్డుల మంజూరీలో అవలంబిస్తున్న విధి విధానాలను అధ్యయనం చేసినట్లు ఆయన వెల్లడించారు. అయితే అదే సమయంలో అంతర్ రాష్ట్రాల నుండి తెలంగాణకు వలస వచ్చిన వారికి అక్కడ ఇక్కడ రెండు చోట్లా తెల్లకార్డులు ఉన్నట్లు తేలిందని అటువంటి వారికి అక్కడో%ళ% ఇక్కడో అన్న అప్షన్ ఇవ్వాలనే ప్రతిపాదనపై ఉప సంఘము చర్చించింది. ప్రస్తుతం రాష్ట్రంలో 89.96 లక్షల రేషన్ కార్డులు ఉన్నాయన్నారు. కాగా రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందే తడవుగా కొత్త తెల్ల రేషన్ కార్డులకు దరఖాస్తు చేసుకునే వెసులుబాటు ఇవ్వడంతో పది లక్షల దరఖాస్తులు వచ్చాయా న్నారు.

తండ్రి కూతురు మరణం ఎన్నో ప్రశ్నలు..

(మొదటిపేజీ తరువాయి...)

టెక్నీషియన్‌గా పనిచేసిన యోగిరెడ్డి ఆ తర్వాత తన వాక్చాతుర్యంతో ఓ యూట్యూబ్ ఛానల్‌లో పనిచేశాడు. నికార్సయినా జర్నలిస్టుగా తక్కువ కాలంలోనే మంచి పేరు సంపాదించుకున్నాడు. హఠాత్తుగా ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడడం అందరిని కలచివేసింది. ఆత్మహత్య చేసుకున్న సమయంలో అక్కడ ఎలాంటి సూసైడ్ నోట్ కూడా లభ్యం కాలేదు. అతని సెల్‌ఫోన్ స్వాదీనం చేసుకున్న పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు. అన్ని కోణాల్లో పోలీసుల విచారణ కొనసాగుతోంది.అయితే యోగి రెడ్డి అంతిమ సంస్కారాలు జర్నలిస్టుల కుటుంబాలను తల్లడిల్లిపోయెలా చేసింది. హనుమకొండలో 15 ఏళ్లకు పైగా ఉంటున్న యోగిరెడ్డికి కనీసం ఇల్లు లేదు. స్వప్న అనే నిరుపేద యువతిని ఆదర్శ వివాహం చేసుకున్నాడు. తన కూతురు ఆదిత్యరెడ్డి ప్రస్తుతం ఐదో తరగతి చదువుతోంది. తన ఆశయాలకు తగ్గట్టే కూతుర్ని కూడా తీర్చిదిద్దుకున్న యోగి రెడ్డి తనతో పాట తీసుకెళ్లాడు. కొద్ది రోజులుగా తాను పని చేస్తున్న యూ ట్యూబ్ చానెల్ లో కూడా పని చేయడం లేదని సమాచారం. ఆర్థిక ఇబ్బందులు వెంటాడుతున్నాయి. ఆత్మాభిమానం తనను కుంగిపోయేలా చేసింది. ఈ క్రమంలోనే ఆత్మహత్యకు పాల్పడి ఉంటాడని అంతా భావిస్తున్నారు.అయితే యోగి అంతిమ సంస్కారాలు జర్నలిస్టు లోకాన్ని కలచివేసింది. అద్దె ఇంటి యజమాని అంత్యక్రియలు సందర్భంగా తన ఇంట్లో శుభకార్యము ఉన్న నేపథ్యంలో డెడ్ బాడీని ఇంటికి తీసుకు రావద్దని అభ్యంతరం వ్యక్తం చేశారు. తన స్వగ్రామం వనపర్తిలో కూడా ఆయనకు ఇల్లు లేదు. ఈ నేపథ్యంలోనే కుటుంబానికి దూరంగా ఉంటున్న యోగిరెడ్డి అంత్యక్రియలు ఎక్కడ చేయాలని అంతా ఆయోమయానికి లోనయ్యారు. ఈ క్రమంలోనే తన తల్లి, సోదరి, భార్య అంతా కలిసి జనగామకు తీసుకెళ్లి తన సోదరి ఇంటి వద్ద అంతిమ సంస్కారాలు నిర్వహించారు.అందరితో కలిసిమెలిసి ఆప్యాయంగా ఇంట్లో ఒకరిగా నడుచుకున్న యోగిరెడ్డి మరణవార్త ప్రతి ఒక్కరిని తల్లడిల్లిపోయేలా చేసింది. అన్ని తానే అనుకొని యోగిరెడ్డి జీవితంలో పాలుపంచుకుంటున్న అతని సహచరిని స్వప్న గుండెలు అవిసెల తల్లడిల్లిపోతుంది. వృత్తిరీత్యా యాక్టివ్‌గా పనిచేసిన యోగి హఠాత్తుగా ఎందుకు ఆత్మహత్య చేసుకున్నాడో అర్థం కావడంలేదని తల్లి పోతుంది. యోగి మరణం జర్నలిస్టులోకాన్ని, స్థానికులను కలచివేసింది.. జర్నలిజాన్ని ఫ్యాషన్ గా ఎంచుకుని ఈ వృత్తిలోకి అడుగుపెట్టే వారికి ఈ ఆత్మహత్య ఓ గుణపాఠం కావాలని ప్రతి ఒక్కరు అంటున్నారు.ఇళ్ళు లేక పోవడంతో చివరి దశలో కనీసం సొంత ఇంటి వద్ద అంతిమ సంస్కారాలు కూడా నిర్వహించుకోలేని దుస్థితిలో యోగిరెడ్డి డెడ్ బాడీని కొంతసేపు హనుమకొండ లోని ప్రెస్ క్లబ్ లో ఉంచి అక్కడి నుండి జనగామకు తరలించారు. ప్రభుత్వాలు %-% పాలకులు మారిన జర్నలిస్టుల సొంత ఇంటి కల దశాబ్దాల తరబడి పెండింగ్లో ఉండడం వల్లే ఇలాంటి దుస్థితి ఏర్పడిందని జర్నలిస్టు సంఘాల నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పాలకులు స్పందించి జర్నలిస్టులకు సొంత ఇంటి కల నెరవేర్చాలని, ఇలాంటి దుస్థితి మరో జర్నలిస్టుకు రావద్దని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కారణం ఏదైనా యువ జర్నలిస్ట్ తన కూతురితో సహా చేసుకున్న బలవన్మరణం ఇప్పుడు చర్చగా మారింది. పోలీసులు విచారణలో ఏం తేల్చుతారో వేచి చూడాలి.

తెలంగాణకు కొత్త రైల్వే లైన్

(మొదటిపేజీ తరువాయి...)

ఇప్పుడు కొత్తగా ప్రతిపాదించిన భద్రాచలం %-% మల్కాన్ గిరి న

సుంకిశాల వ్యవహారంకు రాజకీయ రంగు

- అధికార, విపక్షాల మధ్య మాటల యుద్ధం
- ప్రమాదాన్ని ఎందుకు దాచి పెట్టారు : కేటీఆర్
- పాపం ముమ్మాటికి బీఆర్ఎస్ దే : కాంగ్రెస్

టి మీడియా, ఆగస్టు 11,హైదరాబాద్ బ్యూరో:

రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణంపై అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ ల మధ్య రాజకీయ యుద్ధం కొనసాగుతోంది. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ మహానగరం దాహార్తి తీర్చే సుంకిశాల తాగునీటి పథకం చుట్టూ రాజకీయ రంగు పులుముకుంటోంది. సుంకిశాల పంప్ హౌజ్ నీట మునగడానికి కారణం ఎవరన్నదానిపై పరస్పరం విమర్శలు దాడి చేసుకుంటున్నాయి. సుంకిశాల ప్రాజెక్టు విషయంలో ప్రభుత్వం అసత్య ప్రచారం చేస్తోందని,మంచి జరిగితే మాది, చెడు జరిగితే మీది అన్నట్లుగా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తున్నదని బీఆర్ఎస్ ధ్వజమెత్తుతోంది.సుంకిశాల ఘటననను కూడా గత ప్రభుత్వం మీదికి నెట్టేసి చేతులు దులుపుకోవాలని ప్రయత్నిస్తున్నదనిమండిపడుతోంది. సుంకిశాల పాపం ముమ్మాటికీ బీఆర్ఎస్దేనని, తప్పును కాంగ్రెస్ పైకి నెట్టాలని చూస్తున్నారని ఈ సంఘటనపై న్యాయ విచారణ జరిపిస్తామని, వాస్తవాలను ప్రజల ముందు చూపెడతామని కాంగ్రెస్ అంటోంది. మసిపూసి బట్టమీద కాల్చివేస్తే సహించేది లేదని కాంగ్రెస్ హెచ్చరిస్తోంది. దీంతో సుంకిశాల కేంద్రంగా రాష్ట్ర రాజకీయాలు మరోసారి వేడెక్కుతున్నాయి.హైదరాబాద్ మహానగర ప్రజల దాహార్తి తీర్చేందుకు నల్గొండ జిల్లా పెద్దవూర మండలం సుంకిశాల వద్ద ఉమ్మడి ఏపీ సీఎంగా కోట్ల విజయభాస్కర్ రెడ్డి ఉన్న సమయంలో పనులు చేపట్టారు. జిల్లాకు చెందిన సీపీఎం, టీడీపీ వర్గాలు అడ్డుకున్నారు. సుంకిశాల నుండి జిల్లాకు తాగునీరు ఇవ్వకుండా హైదరాబాద్ కు ఎలా తరలిస్తారంటూ ఆందోళన చేపట్టారు. ఆ సమయంలో ఏర్పాటు చేసిన కోట్ల కార్యక్రమం సందర్భంగా జరిగిన పోలీస్ ఫైరింగ్ లో ఎస్ఐ చనిపోవడంతోపాటు ఇద్దరు తీవ్రంగా గాయపడడంతో సుంకిశాల పథకం అటకెక్కింది. ఆ తర్వాత అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్ణయంతో ఎలిమినేటి మాధవరెడ్డి ఎత్తిపోతల పథకం రూపు దిద్దుకుంది. వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో పూర్తి స్థాయిలో ప్రారంభమైంది. నాగార్జునసాగర్ రిజర్వాయర్ ద్వారా పుట్టంగండి

వద్ద ఎత్తిపోతల ద్వారా అక్కంపల్లి రిజర్వాయరు నుంచి కోదండాపూర్ వాటర్ ట్రీట్ మెంట్ ప్లాంట్ కు నీటిని చేర్చి, అక్కడ శుద్ధి చేసి రోజుకు మూడు దశల్లో 270 ఎంజీడీల నీటిని తరలిస్తున్నారు.

సుంకిశాల ప్రాజెక్టు...

నాగార్జునసాగర్ జలాశయం డెడ్ స్టోరేజీలో ఉన్నప్పుడు నీటిని లిఫ్ట్ చేయడం కష్టంగా మారి జంట నగరాలకు తాగునీటి కటకట ఏర్పడుతోంది. జంట నగరాలకు భవిష్యత్ తాగునీటి అవసరాల దృష్ట్యా రూ.2215 కోట్ల అంచనా వ్యయంతో ఈ ప్రాజెక్టు నిర్మాణానికి గత బీఆర్ఎస్ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఈ పనులకు 2022 మే 14వ తేదీన నాటి మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావులు శంకుస్థాపన చేశారు. నగర విస్తరణను దృష్టిలో పెట్టుకుని 50 ఏళ్ల నాటికి 2072లో 70.97 టీఎంసీల నీరు అవసరం ఉంటుందని అంచనాతో సుంకిశాల ఇన్‌టేక్ వెల్ పంపింగ్ స్టేషన్‌ను ఎమర్జెన్సీ పంపింగ్ అనే సమస్య లేకుండా ప్లాన్ చేసింది.పెద్దవూర మండలం సుంకిశాల ప్రాజెక్టు వద్ద ఇన్‌టేక్ వెల్ పంపింగ్ స్టేషన్ నిర్మాణ పనులు 70 శాతం పూర్తయ్యాయి. వివిధ లోతుల్లో నీటిని తీసుకునేందుకు వీలుగా పంప్ హౌస్ నుంచి మూడు సొరంగాలు(టన్నెళ్లు) నిర్మిస్తున్నారు. నాగార్జున సాగర్ జలాశయంలో 455 అడుగుల లోతు నుంచి నీటిని తీసుకునేందుకు వీలుగా మొదటి సొరంగాన్ని, 450 అడుగుల లోతు నుంచి తీసుకునేందుకు రెండోది, 547 అడుగుల లోతు నుంచి నీటిని తీసుకునేందుకు మూడోది నిర్మిస్తున్నారు. పంప్ హౌస్, కృష్ణానదికి మధ్య కేవలం 192 మీటర్లు మాత్రమే దూరం ఉంది. వరద వచ్చిన సమయంలో ఆ ఉద్ధృతి తాకిడి పంప్ హౌస్ లోకి చేరకుండా రక్షణ గోడ (రిటెయినింగ్ వాల్) నిర్మించారు. వచ్చే వేసవిలోగా నీరు అందించాలనే ఉద్దేశంతో మధ్య టన్నెల్ పనులు పూర్తిచేసే క్రమంలో సంపువైపు టన్నెల్ ముందు భారీ గేటు ఏర్పాటు చేశారు.

నీటమునిగిన పంప్ హౌస్..

నాగార్జునసాగర్ కు భారీగా వరద నీరు పోటెత్తడం, ఒక్కసారిగా పంప్ హౌస్ రెండో సొరంగ మార్గం నుంచి ప్రవాహం ఉధృతంగా రావడంతో టన్నెల్ ముందు భాగంలో నిర్మాణంలో ఉన్న గేటుతోపాటు రక్షణ గోడలోని ఒక ప్యానెల్ కొట్టుకుపోయాయి. దీంతో 83 మీటర్ల లోతులో ఉన్న పంప్ హౌస్ లోని సంపు పూర్తిగా నీటితో నిండిపోయింది.

ఘటనపై ఉన్నత స్థాయి విచారణ...

మరోవైపు రిజర్వాయర్ వైపు ఉన్న మట్టిని తొలగించారు. ఈ ఏడాది ఆగస్టు చివరి నాటికిగానీ మధ్య టన్నెల్ స్థాయి వరకు వరద రాదని అధికారులు భావించారు. 'దానికి భిన్నంగా దాదాపు 3.5 లక్షల క్యూసెక్కుల ఇన్ ఫ్లో రావడంతో సాగర్ వద్ద అకస్మాత్తుగా ఒత్తిడి పెరిగి టన్నెల్లోకి భారీ వరద చేరింది. దీంతో టన్నెల్ గేటు ధ్వంసమై, దానికి అనుసంధానంగా ఉన్న రక్షణగోడ కూలిపోయి, వరద నీటితో పంప్ హౌస్ మునిగిపోయిందని జలమండలి అధికారులు చెబుతున్నారు. రక్షణ గోడకు సంబంధించి మూడు బ్లాకులు ఉండగా, మధ్యలో ఉన్న టెన్నెల్ ప్యానెల్ మాత్రమే కూలిందని, మరమ్మతులు చేయాల్సిన బాధ్యత ఆ సంస్థదేనని స్పష్టం చేశారు. ప్రస్తుత నీటిమట్టం తగ్గిన తర్వాత దెబ్బతిన్న సైడ్ వాల్ భాగాన్ని నిర్మాణ సంస్థ సొంత ఖర్చుతో పునర్మిస్తుందని జలమండలి వివరించింది. ఈ పునర్మిర్మాణ పనులకు సుమారు రూ.20 కోట్ల వరకు ఖర్చు అవుతుందని ప్రాథమికంగా అంచనా వేసింది. ఆ ఘటనపై బోర్డు స్థాయిలో ఉన్నత ఇంజినీర్లతో, ఒక విచారణ కమిటీ ఏర్పాటు చేసినట్లు జలమండలి స్పష్టం చేసింది. ఈ ఘటనతో హైదరాబాద్ తాగునీటి సరఫరాకు ఎలాంటి ఆటంకం లేదని జలమండలి వివరించింది.

ప్రమాదాన్ని ఎందుకు దాచి పెట్టారు.. కేటీఆర్

50 ఏళ్లు హైదరాబాద్ లో నీటికి ఇబ్బంది రాకుండా కేసీఆర్ ముందు చూపుతో ఈ సుంకిశాల ప్రాజెక్ట్ పూర్తి చేశారని, రాష్ట్ర ప్రభుత్వ పర్యవేక్షణ లోపం వల్ల పంపు హౌస్ రక్షణ గోడ కూలిపోయిందని కేటీఆర్ విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మొద్దు నిద్రతో వ్యవహరించిందని, అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నప్పుడే సుంకిశాల ప్రమాదం జరిగితే హౌస్ లో ఎందుకు ప్రకటన చేయలేదని, వారం రోజులు ఈ ప్రమాదాన్ని దాచి పెట్టారని కేటీఆర్ మండి పడుతున్నారు. ఈ డ్యామేజ్ పై జుడీషియరి ఎంక్వైరీ జరిపించాలని డిమాండ్ చేశారు. సుంకిశాల ప్రాజెక్టు విషయంలో ప్రభుత్వం అసత్య ప్రచారం చేస్తోందని, మంచి జరిగితే మాది.. చెడు జరిగితే మీది అన్నట్లుగా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తున్నదని కేటీఆర్ ధ్వజమెత్తారు. సుంకిశాల ఘటననను కూడా గత ప్రభుత్వం మీదికి నెట్టేసి చేతులు దులుపు కోవాలని ప్రయత్నిస్తున్నదని కేటీఆర్ మండిపడ్డారు.

సుంకిశాల పాపం ముమ్మాటికి బీఆర్ఎస్ దే- కాంగ్రెస్..

సుంకిశాలలో కూలిన రిటైనింగ్ సైడ్?వాల్?, నీట మునిగిన ఇన్?టెక్ వెల్, పంపింగ్ స్టేషన్?ను శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు పరిశీలించారు. ఘటన జరిగిన తీరు, కారణాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. సుంకిశాల ప్రాజెక్టును ఎందుకు ప్రారంభించారో కేసీఆర్, కేటీఆర్ కే తెలియాలి, జంట నగరాలకు తాగునీరు అందించేందుకు సుంకిశాల అవసరం లేదని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. ఇది కేసీఆర్ మానస పుత్రికనో లేక కేటీఆర్ మానస పుత్రికనో అర్థం కావడం లేదని అన్నారు. కేటీఆర్ రాజకీయ విమర్శలు చేయడం సరికాదని, కాంగ్రెస్ పార్టీ పై విమర్శలు చేయడం సరికాదని గుత్తా అన్నారు.సుంకిశాలలో జరిగిన ఘటన చిన్నదని, నష్టం కూడా తక్కువేనని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. దీంతో ప్రజలకు, ప్రభుత్వానికి ఎలాంటి నష్టం లేదని స్పష్టం చేశారు. సుంకిశాల అన్ని పనులు బీఆర్ఎస్ హయంలోనే జరిగాయని,ఎందుకు విమర్శలు చేస్తున్నారో అర్థం కావడం లేదని అన్నారు. సుంకిశాలలో కూలిన రిటైనింగ్ సైడ్?వాల్?, ఇన్?టెక్ వెల్, పంపింగ్ స్టేషన్? నీట మునిగిన విషయం సోషల్ మీడియా ద్వారానే ప్రభుత్వానికి తెలిసిందని ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఘటన జరగగానే ప్రభుత్వం స్పందించిందని చెప్పారు. మొత్తంగా సుంకిశాల కేంద్రంగా అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ ల మధ్య సాగుతున్న మాటల యుద్ధం ఏ టర్న్ తీసుకుంటుందో చూడాలి.

వజ్రం దొరికేనా... అదృష్టం వరించేనా

టీ మీడియా, ఆగస్టు 10, మహానంది:

మహానంది మండలం గాజులపల్లె గ్రామ సమీపంలోని నల్లమల్ల అడవిలో గల శ్రీ సర్వ లక్ష్మీనరసింహస్వామి ఆలయ పరిసర ప్రాంతంలో వజ్రాల అన్వేషణకు అధిక సంఖ్యలో ప్రజలు తరలివస్తున్నారు.ప్రకాశం, కర్నూలు, నెల్లూరు,విజయవాడ,నంద్యాల పలు జిల్లాలకు చెందిన ప్రజలు వచ్చి వారి అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. గత కొన్ని రోజులుగా వర్షాలు కురవడంతో,ఈ ప్రాంతంలో వజ్రాలు దొరుకుతాయని ప్రజలు పలు జిల్లాల నుండి వచ్చి వారి అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు.

ఇక్కడ ఎన్నో సంవత్సరాలుగా తొలకరి జల్లులు కురిసినప్పుడు, ఈ ప్రాంతంలో వజ్రాలుదొరుకుతాయని, ప్రతినిత్యం ప్రజలు నలుమూల ప్రాంతాల నుండి వచ్చి వారి అదృష్టాన్నిపరీక్షించుకుంటున్నారు.వర్షం పడగానే ఏదో ఒక వజ్రం దొరుకుతుందని, దాంతో లక్షధికారులు కావొచ్చనే ఉద్దేశంతో వివిధ ప్రాంతాలకు చెందిన వారు ఇక్కడికి తరలివచ్చి, వజ్రాల అన్వేషణలో నిఘ్నమయ్యారు.

రాజప్రసాదన్ని కాపడుకుంటాం

- ఎమ్మెల్యే మేఘా రెడ్డి

టీ మీడియా, ఆగస్టు 10, వనపర్తి బ్యూరో :

వనపర్తి జిల్లాకే తల మాణికంగా ఉండే రాజప్రసాదం (రాజా గారి బంగ్లా) పాలిటెక్నిక్ కళాశాలలో ముందస్తు ఆలోచన, అవగాహన లేకుండా ఏర్పాటు చేసిన సిసి రోడ్లు నేడు రాజప్రసాదానికే ఇబ్బందిగా మారాయని, వాటి నిర్మాణంతో వర్షపు నీరు పూర్తిగా రాజమహల్ లోకి చేరి రాజమహల్ కి ముప్పు వాటిల్లేల ఉందని, గొప్ప చరిత్ర కలిగిన రాజప్రసాద్ ఎన్ని ఇబ్బందులు వచ్చినా కాపాడుకుంటామని వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి పేర్కొన్నారు.నివారం ఆయన, రోడ్లు భవనాల శాఖ అధికారులతో కలిసి రాజభవనాన్ని సందర్శించి పరిశీలించారు.రాజ భవనంలోకి నీరు రాకుండా ఉండేందుకు తగిన చర్యలు తీసుకోవాలని అవసరమైతే నీటిపారుదల శాఖ డ్యామ్ సేఫ్టీ అధికారి వనపర్తి వాస్తవ్యుడైన శ్రీనివాస్ రెడ్డి సహకారం తీసుకోవాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు.గత ప్రభుత్వ పాలకూడా లాగా ఇష్టానుసారంగా పనులు చేయకూడదని, హిస్టారికల్ ప్లేస్ లైన్ ఇలాంటి వాటిని కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరూ సహకారం అందించాలని ఎంఎల్ఏ సూచించారు.త్వరలోనే రాజ ప్రసాదానికి పూర్వపుకల వచ్చేలా తీర్చిదిద్దుతామని అయన అన్నారు.పట్టణ వాసులు, జిల్లా వాస్తవ్యులు, మేధావులు విజ్ఞులు, పెద్దలు సైతం హిస్టారికల్ ప్లేస్ లను కాపాడుకునేందుకు తమ వంతుగా సహకరించాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చీర్ల చందర్, మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సినారే పురస్కారాల ప్రదానోత్సవం

- పాల్గొన్న ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి

టీ మీడియా, ఆగస్టు10, వనపర్తి బ్యూరో :

హైదరాబాద్ లోని తుర్క యంజాల్ లో మహాకవి సినారే కళాపీఠం ఆధ్వర్యంలో తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో శనివారం జరిగిన సినారే పురస్కారాల ప్రదానోత్సవం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖ సాహితీవేత్తలు నందిని సిధారెడ్డి , జలంధర్ రెడ్డి , రాములు , రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

పెళ్లి వేడుకలలో పాల్గొన్న మాజీ మంత్రి

టీ మీడియా, ఆగస్టు 10, వనపర్తి బ్యూరో :



ప్రముఖ న్యాయవాది మన్మోహన్ రావు కుమారుడు రఘువంశీ వివాహ రిసెప్షన్ శ్రీనివాస పద్మావతి గార్డెన్ నందు జరిగింది. ఈ రిసెప్షన్ కార్యక్రమాన్నికి మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఘనపూర్ మండలములోని ముందరి తాండాకు చెందిన రాములు నాయక్ వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. నిరంజన్ రెడ్డి వెంట బి.లక్ష్మయ్య,వాకిటి.శ్రీధర్, పి.రమేష్ గౌడ్, నందిమల్ల.అశోక్, చంద్రశేఖర్ రావు, సురేందర్ ఉన్నారు.

మల్లారెడ్డి యూనివర్సిటీలో ఉద్రికత్త

- ఫర్నీచర్ ధ్వంసం

టి మీడియా, ఆగస్టు 11,హైదరాబాద్ :

బీఆర్ఎస్ మాజీ మంత్రి మల్లారెడ్డికి సంబంధించిన మల్లారెడ్డి అగ్రికల్చర్ యూని వర్సిటీలోశనివారం ఉద్రిక్తత నెలకొంది. రెండు రోజుల కిందట ఒక విద్యార్థి అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన విషయం తెలిసింది. దీనిపై విద్యార్థి సంఘాలు ఆందోళ నకు దిగాయి. ఎన్ఎస్ యూఐ, ఏబీవీపీ, విద్యార్థి సంఘాలు కాలేజీలోకి ప్రవేశించి నిరసనలు తెలిపారు. విద్యార్థి మరణంపై కాలేజీ యాజమాన్యం స్పందించా లని డిమాండ్ చేశారు. యూనివర్సిటీ ఫర్నీచర్, అద్దాలు ధ్వంసం చేశారు. తరగతులు బహిష్కరించిన విద్యార్థులు విద్యార్థులు తరగతులను బహిష్కరించి మైదానంలో బైఠాయిం చారు. విద్యార్థి తల్లిదండ్రులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కాలేజీ వద్దకు చేరుకున్న పేట్ బాషీరాబాద్ పోలీసులు విద్యార్థి సంఘ నేతలను మందలించే ప్రయత్నం చేశారు. ఘటనపై పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు.

పోరాటాల ద్వారా హక్కులు నెరవేరుతాయి

- టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు

టీ మీడియా, ఆగస్టు 10, వనపర్తి బ్యూరో:

అనేక మంది ఉద్యమ నేతల పోరాటాల వల్లనే ఉపాధ్యాయుల హక్కులు నెరవేరుతున్నాయని టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్.రవి ప్రసాద్ గౌడ్ డి కృష్ణయ్య అన్నారు. యుటీఎఫ్ ఏర్పడి 50 సంవత్సరాల సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ సంక్షేమ నిధి జిల్లా కన్వీనర్ టి.హనుమంతు జండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులకు సంఘము లేని నాటి నుంచి కోర్టు ద్వారా సాధించి ఉపాధ్యాయ ఉద్యమాన్ని నిర్మించారని, తద్వారా అనేక హక్కులు నెరవేర్చుకున్నామని అన్నారు. అధ్యాయనం, అధ్యాపనం,సామాజిక స్పృహ లక్ష్యాలతో హక్కులు ,బాధ్యతలు రెండు నేత్రాలుగా భావించే యుటిఎఫ్ పనిచేస్తుందన్నారు . విద్యా రంగాన్ని రక్షించుకోవడానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శులు శ్రీనివాస్ గౌడ్,తిమ్మప్ప, ఆర్ రామన్ గౌడు, లక్ష్మణ్ గౌడ్, నాయకులు శివ ,డి రాము, ఆంజనేయులు , వెంకటేష్ , అయోధ్య రాములు,చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు. టీఎస్ యుటిఎఫ్ జెండాను టీ. హనుమంతు ఆవిష్కరించారు.

ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చలో హైదరాబాద్

టీ మీడియా, ఆగస్టు 10, వనపర్తి బ్యూరో :

ఎస్సీ వర్గీకరణను సమర్థిస్తూ సుప్రీంకోర్టు ఏడుగురు బెంచ్ యిచ్చిన తీర్పుపై 13న హైదారాబాద్ కేంద్రంగా ఎమ్మార్పీఎస్ విజయోత్సవ ర్యాలీ.వనపర్తి జిల్లా నుంచి ఎమ్మార్పీఎస్ మాదిగ విద్యార్థులు , నిరుద్యోగులు అధిక సంఖ్యలో కదిలి రావాలని కొమ్ము చెన్న కేశవులు మహాజన్ ఎమ్మార్పీ ఎస్జిల్లా అధ్యక్షులు తెలిపారు. శనివారంఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా కేంద్రంలో పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో మైదానంలో సమావేశం ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా అనుబంధ సంఘాల సమన్వయకర్త గంధం గట్టయ్య మాదిగ హాజరై సమావేశాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ విజయాన్ని సాధించినందుకు గాను ఆగస్టు 13న హైదరాబాద్ కేంద్రంగా నిర్వహించబోయే ఎమ్మార్పీఎస్ విజయోత్సవ ర్యాలీని జయప్రదం చేయాలని జిల్లా వ్యాప్తంగా ముఖ్యంగా వనపర్తి జిల్లా నుంచి అధిక సంఖ్యలో ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల నాయకులు మాదిగ విద్యార్థులు నిరుద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో మొలకపల్లి పరశరాముడు ఎం ఎస్ ఎఫ్ వనపర్తి జిల్లా అధ్యక్షులు ,నరసింహా మాదిగ మాజీ ఉప సర్పంచ్,వడ్డేమన్ రవి,నాగరాజు,యాదగిరి , శ్రీనివాస్ నాయుడు,గంధం చంద్రయ్య,కుశ కుమార్, గంధం రాజు, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

వెంటనే పట్టాలు ఇవ్వాలి

టీ మీడియా ఆగస్టు 10 గోదావరిఖని ప్రతినిధి:

రామగుండం కార్పొరేషన్ పరిధి పవర్ హౌస్ కాలనీలోని ఓ ప్రైవేట్ గార్డెన్లో సిపిఎం పార్టీ పెద్దపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఉత్తర తెలంగాణ రాజకీయ శిక్షణ తరగతులు శనివారం ప్రారంభించారు. క్లాసులకు ముందుగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు ఏ. మహేశ్వరి జెండా ఆవిష్కరించారు. అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి వై యాకయ్య క్లాసులను ప్రారంభించారు. సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు లిల్లాల బాలకృష్ణ ప్రిన్సిపాల్ గా వ్యవహరించారు. గతి తార్కిక చారిత్రక భౌతిక వాదం సబ్జెక్టు పై సాగర్ సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు క్లాస్ బోధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల నుంచి తెలంగాణ రాష్ట్రంలో అనేక జిల్లాల్లో ప్రభుత్వ స్థలాల్లో ఇల్లు లేని నిరుపేదలు ఇల్లు నిర్మించుకొని నివాసం ఉంటున్నారని అన్నారు. వారికి సరైన రోడ్లు, త్రాగునీరు తదితర మౌలిక సదుపాయాలు లేక వర్షాలకు చాలా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రోడ్లు, డ్రైనేజీ మంచినీటి సౌకర్యం వెంటనే కల్పించాలని కోరారు. ఈ మధ్య కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్లో పేదలకు ఇండ్ల కేటాయింపుకు బడ్జెట్లో నిధులు కేటాయించలేదని కేంద్ర ప్రభుత్వం విస్మరించిందని అన్నారు. నిరుపేదలకు కేంద్ర ప్రభుత్వం 10 లక్షల రూపాయలు ఇంటి నిర్మాణానికి ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం కూడా స్పందించి 5 లక్షల రూపాయలు ఇవ్వాలని, ఇళ్ల పట్టాలు ఇవ్వాలని కోరారు. లేనిపక్షంలో పోరాటాలు కొనసాగిస్తామని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్య దర్శి వర్గ సభ్యులు వేల్పుల కుమారస్వామి, రామాచార్యులతో పాటు భాగ్య, అనూష, సృజన ,భవాని, బంద్ర మహేశ్వరి, జమున ,వాణి, శివకుమార్, సతీష్, బాలకృష్ణ, క్రాంతి, పెద్దపల్లి ,జగిత్యాల, మంచిర్యాల జిల్లాల నుంచి గుడిసె వాసులు పాల్గొన్నారు.

సహారాలో దాచుకున్న డబ్బులు తక్షణమే చెల్లించాలి

టీ మీడియా,ఆగస్ట్ 10,గోదావరిఖని :

సహారాలో దాచుకున్న డబ్బులు తక్షణమే చెల్లించే విధంగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలని దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మద్దెల దినేష్ శెనివారం డిమాండ్ చేశారు.అనంతరం అయిన మాట్లాడుతూ... దేశ వ్యాప్తంగా నాలుగు కోట్ల మంది సహారా బాధితులు ఉన్నారని అన్నారు. బాధితులు ఎన్నో ఆందోళన కార్యక్రమాల తరువాత కేంద్ర ప్రభుత్వం స్పందించి దశల వారీగా చెల్లించేందుకు సిద్ధపడిందని చెప్పారు. ఇప్పటికీ పూర్తిస్థాయిలో పంపిణీ చేయలేదని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టి సారించి బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

టార్పలిన్ కవర్ అందజేత

టీ మీడియా, ఆగస్టు,10ఎండపల్లి:

ధర్మపురి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్పు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ వివాహ వార్షికోత్సవం,పురస్కరించుకొని, మరియు ఆర్యా వైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు మైలారపు లింబద్రి జన్మదినం సందర్భంగా వెల్గటూర్ మండలంలోని శాఖాపూర్ గ్రామానికి చెందిన నిరుపేద మహిళ ఈగం కళావతికి చెందిన గృహం ఇటీవల కురిసిన వర్షాల కారణంగా ఇల్లు మొత్తం కురుస్తున్నందున విషయం తెలిసిన తెలంగాణ ఆర్యవైశ్య పేద కుటుంబాల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సముద్రాలా రమేష్ గుప్తా,ఇంటి పైకప్పు టార్పాలిన్ కవర్ తో పాటు బియ్యం,నిత్యావసర సరుకులు సుమారు 6 వేల రూపాయల విలువైన వస్తువులను అందజేశారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన మాజీ మంత్రి

టీ మీడియా, ఆగస్టు 10, వనపర్తి బ్యూరో :

గోపాల్ పేట మండల కేంద్రంలోని పిహెచ్సిసి ని సందర్శించిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి. డ్యూటీ డాక్టర్ క్లవెన్ మార్కుకి పలు సూచనలు చేశారు. ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని రోగులకు అందుబాటులో ఉండాలని అన్నారు. సాదారణ కాన్పులు అధికంగా చేసి సామాన్యులకు ఆర్థిక భారం తగ్గించాలని అన్నారు. బిఆర్ఎస్వై రాష్ట్ర నాయకులు శ్రావణ్ కుమార్ కి జన్మించిన చిన్నారిని ఆశీర్వదించారు. శ్రావణ్ కుమార్ దంపతులను పరామర్శించారు. నిరంజన్ రెడ్డి వెంట మండల పార్టీ అధ్యక్షులు బాలరాజు,మాజీ కో..ఆప్షన్ మతీన్,మాజీ సర్పంచ్ శ్రీను,పట్టణ అధ్యక్షులు రాజేష్ గౌడ్,ఆరోగ్య సిబ్బంది కవిత,స్వాతి ఉన్నారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

టీ మీడియా, ఆగస్టు 10, వనపర్తి బ్యూరో :

కల్వకుర్తి మండలంలోని పంజుగుల గ్రామ పంచాయతీకి చెందిన జక్కుల సరిత శ్రీనివాసులు (మాజీ ఉపసర్పంచ్) కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందడం జరిగింది.ఈ విషయం తెల్సుకుని మృతురాలి కుటుంబానికి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్,మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ %డ% బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్ సహకారంతో ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది. భవిష్యత్తులో వారి కుటుంబానికి అన్ని రకాలుగా అండగా ఉంటామని ఉప్పల వెంకటేష్ తెలియ జేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప్పల వెంకటేష్ సైన్యం %డ% బిఆర్ఎస్వి కల్వకుర్తి అధ్యక్షుడు దారమోని గణేష్, జక్కుల బాలరాజు, రాజేష్, సాయిలు,రామస్వామి, పరుషరాములు తదితరులు పాల్గొన్నారు.